శిథిలాశ్రువులు

యం.వి.యస్. శర్మ
సి.హెచ్. శ్రీరామ్మూర్తి

ఆకాశాన్ని మబ్బులు దట్టంగా కమ్ముకుంటున్నాయి. ఏమాత్రం చల్లని గాలి తగిలినా నీటి బిందువు లుగా మారి భూమిని చేరుకుందామని ఎదురు తెన్నులు చూస్తున్నాయ్. ఆ మబ్బుల కాంతి కొబ్బరి చెట్ల మీద పడి, వాటి ఆకులు ఆకర్షణీయంగా కన్పిస్తున్నాయ్. ఇంత లోనే ఎక్కడ్నించో కొన్ని పిల్లగాలులు వచ్చి నన్ను తాకి, దూరంగా వెళ్ళిపోయాయ్.

రావచ్చు...వర్షం రావచ్చు...ఇంకొద్ది క్షణాలలోనే రావచ్చు...

ఎందుకైనా మంచిదని లాన్ లోంచి యింట్లోకి నడిచాను కుర్చీతో సహా.

ఎందుకో విసుగ్గా అనిపించి సిగరెట్ వెలిగించి, రిలాక్సింగ్‌గా మంచం మీదకు చేరాను. సిగరెట్ చివర వున్న నిప్పు, దాన్ని నుసిగా మార్చేస్తుంటే వచ్చేపొగ నాగుండెల్ని నల్లగా మార్చేస్తోందని తెల్సు!

ఇంతలో-దడదడా వర్షం కురుస్తున్న శబ్దంతో పాటు, కిటికీ అంచుపై పడుతున్న నీటి తుంపర నాపై పడుతోంది.

లేచివెళ్ళి తలుపులు మూసి వచ్చాను.

బయట వర్షం పెరుగుతున్న హోరు... విపరీతమైన శబ్దంతో వురుములు...కిటికీ సందుల్లోంచిసైతం లోనికి దూసుకొస్తున్న మెరుపులు...!

మెత్తని ఫోమ్‌బెడ్ మీద పడుకున్నా, అదెందుకో నాకు కావల్సిన సుఖాన్ని యివ్వడం లేదు. నా శరీరాన్ని ముళ్ళకంచె మీద పెట్టినట్లుగా వుంది. నా కెందుకో పిచ్చిగా, వర్షంలో నగ్నంగా పరిగెత్తి గెంతాలన్పించింది. నగ్నంగా వెళ్ళలేను కనుక, మామూలుగానే బయలుదేరాను. తలుపు తీయగానే బయటి నుంచి దూసుకొచ్చిన గాలి, నన్ను వెనక్కి నెట్టేసింది. అతి కష్టం మీద లేచి యింట్లోంచి బైటపడ్డాను.

గాలి-వాన వల్లను కుంటూ-, వీధి దీపాలన్నీ ఆరిపోయాయి.

ఉండుండి ఆకాశంలో తళుక్కుమనే మెరుపులు-వెన్నువెంటనే గుండెలవిసి పోయే శబ్దంతో. వురుములు.

నా ఆలోచనలు అస్తవ్యస్తంగా-గజిబిజి గా సాగిపోతున్నాయ్, పడుతున్న వాన చినుకుల్లా.

అప్రయత్నంగా నా కాళ్ళు ఆ వూళ్ళో వున్న తోటల వేపుగా దారితీస్తున్నాయ్.

ఆ...అదే...అక్కడే...ఆ చెట్టు దగ్గరే...!

నాకాళ్ళు ఎందుకో ఆగిపోయాయ్. నా కళ్ళు ఆ చెట్టు క్రింద వున్న రాయి మీద నిల్చిపోయాయ్.

ఎందుకో...ఎందుకనో...నా కళ్ళనించి అశ్రుధారలు క్రింద పారుతున్న నీటితో కల్సి ఎక్కడికో వెళ్ళిపోతున్నాయ్. కానీ, నా బుర్రలోని ఆలోచన్లు చాలా వేగంగా వెనక్కి వెళ్ళిపోతున్నాయ్.

అలా వెనక్కి వెళ్ళిపోయిన ఆలోచన్లు 'రామం' దగ్గరగా వెళ్ళిపోయ్యాయ్.

ఆకాశంలో మెరిసే మెరుపుల్లో వాడి మొహమే కనపడ్తోంది. వురుముల్లో వాడి గొంతే వినపడ్తోంది. కురుస్తున్న చినుకుల్లో వాడి కన్నీళ్ళే వున్నాయని పిస్తోంది. వాతావరణం ఆనాడు వాడు పొందిన ఆవేదనలా వుంది.

ఎటు చూసినా వాడిమొహమే, దీనంగా చూస్తున్న ఆ రామం మొహమే కన్పిస్తోంది.

నా కళ్ళలోంచి నీళ్ళు వుధృతంగా వస్తూనే వున్నాయి.

రామం!

మొదట్నించీ మేమిద్దరం ఒకే క్లాసులో చదువు కున్నాం. మేమిద్దరం స్నేహితులం కాకపోయినా, ఒకే క్లాసవడం వల్ల అప్పుడప్పుడు మాట్లాడుకుంటూ వుండేవాళ్ళం. ఏడో తరగతి తర్వాత, మావూళ్ళో హైస్కూలు లేకపోవడం వల్ల, పక్క వూర్లోని హైస్కూలు కెళ్తాండే వాళ్ళం.

మా వూరికీ, పక్క వూరికి మధ్య పచ్చని చేలు...ఏపుగా పెరిగిన ఫలవృక్షాలు... గుబురుగా వున్న పొదలు...పాములు నివాస ముండే ముళ్ళ తుప్పలు. యివే గాక మట్టిరోడ్డు కావడంతో పెద్దపెద్ద గోతులు వుండేవి. రెండు వూళ్ళకీ మధ్యలో, చేలలో పని చేసే వాళ్ళు, మధ్యాహ్నం పూట భోజనాలు చేయడాని కని వేసుకొన్న ఒకే వొక్క పూరిపాక వుండేది.

మావూర్నించి హైస్కూలుకు వెళ్ళే పిల్లలందరం గుంపులు గుంపులుగా వెళ్తుండే వాళ్ళం.

ఆ రోజుల్లోనే మా క్లాసులో ఓ అమ్మాయి వుండేది పేరు లీలాకుమారి! ఆమె పేరులా గానే, రూపం కూడా ఎంతో ముచ్చటగా ముద్దుగా-చూసిన కొద్దీ చూడాలన్పించేది. చిన్న తనం కాబట్టి, ఆమె జాకెట్టు పరికిణీలు ధరించేది.

ఆమె అంటే నాకెంతో యిష్టం! అయితే అంత యిష్టంలోనూ నాకు కష్టం కలిగించే విషయం. ఆమె అసలెవరితోనూ మాట్లాడక పోవడం.

ఆమె బిడియ పడ్తోందేమో అనుకొనే వాడ్ని.

కానీ, ఆమె కళ్ళు ఓరగానో...కోరగానో ...వారగానో...వాలుగానో ఆ రామం గాడికేసి చూస్తుండేవి.' ఆమె. వాడికేసి చూసినపుడల్లా, వాడ్ని చితక తన్నాలన్పించేది. ఎందుకో ఆ కోపాన్ని దిగమింగేసుకొనే వాడ్ని. నిజానికి రామానికి, నాకు ఏమీ గొడంలేం లేవు.

ఓ రోజు.

నాకళ్ళు ఆమె గురించే వెతుకుతున్నా య్. ఆమె ఆ రోజు రాకపోవడంతో రామాన్నే పరిశీలించసాగాను. వాడు కూడా మధ్య మధ్య ఆమె కూర్చొనే చోటి కేసి చూస్తున్నాడు.

అంటే. రామం గాడికి కూడా ఆమె అంటే యిష్టమేనన్నమాట!

ఈ వూహ రాగానే నాలో కోపం వుప్పెనలా ముంచు కొచ్చేసేది.

కాలం కొత్త కొత్త సంఘటనల్ని తనలో లీనం చేసుకుంటూ పోతుంది. అదలా కొంత దూరం పోయేసరికి మేమంతా తొమ్మిదో తరగతి లోకి వచ్చేశాం.

వేసవి సెలవుల అనంతరం స్కూలు తిరిగి తెరవబడింది.

మొదటి రోజు లీల స్కూలుకి రాలేదు. 'ఆ రోజు మొత్తం రామం మొహం అసహనంగా పెట్టి ఇబ్బందిగా కదుల్తూనే వున్నాడు.

నాలుగు రోజులు లీలగానే గడిచి పోయా య్. ఈ నాలుగు రోజులూ రామం అసహ నంగా, యిబ్బందిగా కదుల్తూనే వున్నాడు.

ఎందుకో... ఎందుకనో... నాకళ్ళనించి అశ్రుధారలు క్రింద పారుతున్న నీటితో కల్సి ఎక్కడికో వెళ్ళిపోతున్నాయ్. కానీ, నా బుర్రలోని ఆలోచన్లు వేగంగా వెనక్కి వెళ్ళిపోతున్నాయ్. అలా వెనక్కి వెళ్ళిపోయిన ఆలోచనలు 'రామం' దగ్గరగా వెళ్ళి ఆగాయి...!

అయిదో రోజు స్కూల్లో అడుగు పెట్టిందామె. కానీ, మునుపటిలా లేదు. ఏవో కొత్త అందాలు...ఆకర్షణలు-ఆమెలో...ఆమె శరీ రంలో చోటు చేసుకొన్నాయి. ఆమె వస్త్రధారణలో కూడా ఎంతో మార్పు వచ్చింది. ఇంతకు ముందు ఆమె శరీరంలో జాకెట్టు వుండే స్థానంలో రవికె వుంది. రవికెనీ, పరికిణీని కలుపుతూ కవర్ చేస్తున్న వోణీ చాలా పలుచగా...పార దర్శకంగా ఏవో వొంపుల్ని-సొంపుల్ని బహిర్గతం చేస్తోంది.

అటువంటి పరిస్థితిలో ఆమె అందాన్ని ఎంత వర్ణించినా, చాల తక్కువే అవుతుంది.

ఎన్నో రోజుల తర్వాత ఆమె కన్పడింద నే ఆనందం-ఆమె శరీరంలో కలిగిన మార్పు లకు నేను పొందే సంతోషం నన్ను నిలవ నీయడం లేదు.

ఆమె క్లాసులోకి వచ్చి తన చోటులో కూర్చొంది.

నేనామె కేసి చూస్తూనే వున్నాను.

కొన్ని క్షణాల తర్వాత ఆమె ఓరగా రామం కేసి చూసింది.

అప్పుడు కానీ రామం గుర్తు రాలేదు నాకు.

రామాన్ని చూడగానే నా ఆనందం, వుత్సాహం అన్నీ నీరు గారిపోయాయ్. రామం మొహం వుత్సాహంతో వెలిగిపోతోంది.

వాడ్ని కొట్టాలన్న వుద్దేశాన్ని బలవంతాన ఆపుకున్నాను.

నేను ఆమె గురించి యింతగా ఎదురు చూస్తుంటే, ఆమె వాడి కేసి చూడ్డమేమిటి? ఆమె దృష్టిని నావేపుకు తిప్పుకోవాలని నేను చేసిన ప్రయత్నాలన్నీ ఘోరంగా వ్యర్థమై పోయి నాకు టన్నుల కొద్దీ నిరాశనే మిగిల్చేది. ఆ నిరాశలోంచి దుఃఖం ముంచుకొచ్చేది. దుఃఖం లోంచి కసి పుట్టుకొచ్చేసేది. ఆ కసి ప్రత్యేకంగా రామం మీదే వచ్చేది. ఆ కసి పోవాలంటే దుఃఖం పోవాలి. దుఃఖం పోవా లంటే నిరాశ పోవాలి. నిరాశ పోవాలంటే ఆమె నాకేసి చూడాలి. ఆమె నాకేసి చూడాలంటే...

ఏమో!

రోజు రోజుకీ...పూట పూటకీ...గంట గంటకీ...నిముష నిముషానికీ...చివరికి క్షణ క్షణానికీ వాడి మీద కసి...కోపం...కక్ష...పగ పెరిగి పోతవన్నాయ్.

రోజులు గడిచే కొద్దీ వాళ్ళిద్దరి మధ్యా చూపుల బాణాలు ఎగురుతూనే వున్నాయ్.

నాకు మాత్రం వాడి మీద ఏదో చెప్పలేని మంట పెరిగిపోతూ వుంది.

ఆమె మీద యిష్టం, వాడి మీద కోపం సమానంగానే పెరిగిపోతున్నాయి.

వాళ్ళిద్దరు ఒకర్నొకరు యిష్టపడ్తుంటే నా కెందుకంత ఈర్ష్య...అసూయ...?

ఎందుకో నాకే అర్థమయేది కాదు.

నేను స్కూలుకు వెళ్ళేది వాళ్ళిద్దరు ఏం చేసుకుంటారో గమనించడానికేనా-అన్పించేది.

ఇంతలో-తొమ్మిదో తరగతి వార్షిక పరీక్షలు దగ్గర కొచ్చేశాయి.

ఆఖరి పరీక్ష రోజున ఆ లీల-రామం ఒకర్నొకరు చూసుకున్న చూపులు యిప్పటికి నేను మర్చిపోలేదు. మళ్ళీ ఎప్పుడు కలుస్తామో అన్నట్లుగా వున్నాయా చూపులు.

సెలవులన్ని రోజులు వాళ్ళిద్దర్ని గురించే ఆలోచిస్తూ గడిపేశాను.

మామూలుగా స్కూళ్ళు తెరిచారు.

వాళ్ళిద్దరి ప్రవర్తనలో మార్పేమీ లేదు.

వర్షాకాలం వచ్చింది. అందువల్ల క్లాసులు సరిగ్గా